# మురుగునీటిని శుద్ధి చేసి..

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, డిసెంబర్ 15: మురుగునీటిని ఎస్టీపీ ప్లాంట్‌లో శుద్ధి చేసిన తరువాతే మూసీనదిలోకి వదులుతున్నామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాగోలు డివిజన్‌లోని మల్లికార్జున హిల్స్‌లోని మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని (ఎస్టీపీ ప్లాంట్) ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని పహాడీషరీఫ్, ఉస్మానియా ఆసుపత్రి వైపు నుంచి వచ్చే మురుగునీటిని ఎస్టీపీ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసి మూసీలోకి వదలుతున్నామని తెలిపారు. మూసీనది ప్రక్షాళనలో భాగంగా మురుగునీటి శుద్ధి కార్యక్రమం జరుగుతున్నదని చెప్పారు. నియోజకవర్గంలోని మిగిలిన అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపడుతున్నామని అన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నాగోలు డివిజన్‌లోని ఎస్టీపీ ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, అధికారులు

## ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో ఉన్న సరళ మైసమ్మ అమ్మవారిని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం దర్శించుకొని పూజలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో మరో సారి పి.సబితా ఇంద్రారెడ్డి గెలవాలని బడంగ్‌పేట మహిళా సంఘాల ప్రతినిధులు(ఆర్పీలు) మొక్కుకున్నారు. ఎమ్మెల్యేగా ఆమె గెలవడంతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అర్జున్, రాంరెడ్డి, స్వప్న జంగారెడ్డి, శోభ ఆనంద్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడురాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ఆర్పీలు ఉన్నారు.

*– బడంగ్‌పేట, డిసెంబర్15*

## ఎంవీఎస్ఆర్‌లో అంతర్జాతీయ సమావేశం

బడంగ్‌పేట, డిసెంబర్ 15 : అంతర్జాతీయ సదస్సు పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంచుతుందని డాక్టర్ అశోక్ తెలిపారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో ఉన్న ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో అడ్వాన్స్ ఇన్ కంప్యూటేషనల్ ఇంటలిజెన్స్ మొదటి అంతర్జాతీయ సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ.. కంప్యూటేషనల్ ఇంటలిజెన్స్ పురోగతిపై పెను మార్పులు వస్తున్నాయన్నారు. గణన మేధస్సులో ప్రస్తుతం పోకడలను చర్చించడానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గ్లోబల్ ఐటీ నిపుణులు, విద్యావేత్తలు, విద్యార్థులను ఒక చోట చేర్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్, డాక్టర్ గౌతమ్, మహాపాత్ర డైరెక్టర్ పరాగ్ కులకర్ణి, డాక్టర్ వేణుగోపాల్ రావు, డాక్టర్ ఏవీ కృష్ణ ప్రసాద్, విజయ భాస్కర్ తదితరులు ఉన్నారు.



వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలంగాణ రాష్ట్ర మార్కెట్ ఉద్యోగుల సెంట్రల్ ఫోరం అధ్యక్షుడు చిలుక నరసింహా రెడ్డి, కార్యదర్శి ఎం.డి.ఫసియుద్దీన్ తదితరులు *– ఆర్కేపురం, డిసెంబర్ 15*

## పీవీటీ మార్కెట్‌లో లక్కీడ్రా..



పీవీటీ మార్కెట్‌లో లక్కీ డ్రా తీస్తున్న కమిటీ ప్రతినిధులు

ఆర్కేపురం, డిసెంబర్ 15: కొత్తపేటలోని పీవీటీ మార్కెట్‌లో 20వ వార్షికోత్సవం సందర్భంగా లక్కీ డ్రా తీశారు. గత నెల 10 నుంచి డిసెంబర్ 13 వరకు ప్రతి రూ.వెయ్యి కొనుగోలుపై కస్టమర్లకు ఓ కూపన్ అందజేశారు. పీవీటీ మార్కెట్ కమిటీ ప్రతినిధులు కస్టమర్ల సమక్షంలో 100 మందికి లక్కీ డ్రా తీసి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్, 8 మందికి యాక్టీవాలు, 11 మందికి రూ.5వేలు, 80 మందికి రూ.3వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కైరంకొండ ధనుంజయ, బొడ్డు శ్రీధర్, భువనగిరి శ్రీనివాసులు, కృష్ణ, భిక్షపతి, చంద్రయ్య, పురుషోత్తం, దానయ్య, సోమయ్య, కృష్ణమూర్తి ఉన్నారు.



నాగోల్‌లో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొని పూజలు నిర్వహించిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న గురుస్వాములు

*– మన్సూరాబాద్,డిసెంబర్ 15*

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



హయత్‌నగర్‌లో పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్స్ అందజేస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

మన్సూరాబాద్, డిసెంబర్ 15: పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధి... శ్రీరామ్‌నగర్‌కాలనీలోని కార్పొరేటర్ కార్యాలయంలో శుక్రవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో సమకూర్చిన వ్యక్తిగత సంరక్షణ కిట్లను పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవాన్ శ్రీనివాసరావు, నాయకులు పాతూరి శ్రీధర్‌గౌడ్, మునగాల హరీశ్ రెడ్డి, సౌరాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

***హయత్‌నగర్ డివిజన్ పరిధిలో..***

హయత్‌నగర్ : డివిజన్ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు పీపీఈ(పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్) కిట్లను హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధికారి లక్ష్మయ్య, సూపర్‌వైజర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

– బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సచివాలయనగర్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పీపీఈ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, డివిజన్ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేవైఎం సెక్రటరీ పవన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏ పురుషోత్తం, బాలకృష్ణ, చంద్రశేఖర్, ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోండి

ఎల్బీనగర్, డిసెంబర్ 15 : ఉచిత న్యాయ సలహా కేంద్రం సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కాంగ్రెస్ ప్రచారం కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని శివపురి కాలనీలో మధుయాష్కీ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సలహా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కేంద్రం ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 7గంటల మధ్య, ప్రతి శనివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు న్యాయ నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ న్యాయ సలహా కేంద్రాన్ని హైకోర్టు న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ చలకాని వెంకట్ యాదవ్ సమన్వయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దాసరి శ్రీనివాస్, ప్రదీప్, ఊర్మిళ, లక్ష్మి పాల్గొన్నారు.

## దివ్యాంగుల సదరంలో వాటర్‌ఫిల్టర్ ఏర్పాటు

చంపాపేట, డిసెంబర్15: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ చంపాపేట డివిజన్ పరిధి రెడ్డి కాలనీలోని దివ్యాంగుల సదరంలో ఉన్న దివ్యాంగులకు ఇచ్చిన వాగ్ధానం మేరకు సొంత ఖర్చులతో వాటర్ ఫిల్టర్, ఇంటర్‌నెట్ వైఫై కనెక్షన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి, నాయకులు వజీర్ ప్రకాశ్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, రవీందర్ గౌడ్, బద్రీనాథ్ గుప్త, గోపాల్ ముదిరాజ్, మోహన్ రెడ్డి, పెంటయ్య గౌడ్, పూల నాగరాజ్, సుమన్, జెల్ల నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



కందుకూరు మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామానికి చెందిన గ్రామస్తులు తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

*– కందుకూరు, డిసెంబర్ 15*

## సీసీరోడ్డు పనుల పరిశీలన

బడంగ్‌పేట, డిసెంబర్15: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ ఆర్వీఆర్, రాజీవ్ గృహకల్ప తదితర కాలనీల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని మేయర్ అధికారులకు సూచించారు. నాసిరకమైన రోడ్లు వేస్తే చర్యలు తప్పవని, పనిచేయని కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏఈ వినీల్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల కృష్ణ, తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, డిసెంబర్ 15: 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ రామకృష్ణ తెలిపారు. కొత్తపేట పరిధిలో ఉదయం 9:30 నుంచి 10:30 వరకు, మారుతీనగర్ పరిధిలో మారుతీనగర్ రోడ్డు నం.1,2, న్యూ మారుతీ నగర్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాలు. శ్రీనివాస కాలనీ పరిధిలో ఉదయం 10:30 నుంచి 11:30 వరకు శ్రీనివాస కాలనీ, వేంకటేశ్వర కాలనీ. గణేశ్‌నగర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గణేశ్‌నగర్, కుంట్లూరు, నారాయణ కళాశాల, శివశంకర్ కాలనీ, రత్న కాలనీ, ఇష్టకామేశ్వరీ దేవాలయం పరిసర ప్రాంతాలు. మన్సూరాబాద్ పరిధిలో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు మన్సూరాబాద్, భవానీనగర్, మధురానగర్, ఆగమయ్య కాలనీ, అనిత నగర్, మల్లికార్జున్‌నగర్, వివేకానందనగర్ పరిసర ప్రాంతాలు. స్వాతిరెసిడెన్సీ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4గంటల వరకు సీఎస్ఆర్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, వీరన్నగుట్ట, అంజలి రెసిడెన్సీ, స్వాతి రెసిడెన్సీ, హత్తిగూడ, శ్రీరామనగర్ కాలనీ, శివంహిల్స్, రాజరాజేశ్వరి కాలనీ, పవన్‌గిరి కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించండి

మన్సూరాబాద్, డిసెంబర్ 15 : కొన్నేండ్ల క్రితం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు శిథిలావస్తకు చేరుకోవడంతో ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి సెవన్‌హిల్స్ కాలనీ, మన్సూరాబాద్ వీకర్‌సెక్షన్ కాలనీల్లో ప్రమాద భరితంగా మారిన విద్యుత్ స్తంభాలను తొలగించాలని, వెంకటరమణ కాలనీలో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం ఆమె విద్యుత్ విభాగం ఎస్ఈ కరుణాకర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... గతంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కొత్తగా ఏర్పడిన కాలనీలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం వల్ల లోఓల్టేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు.నూతనంగా ఏర్పడిన కాలనీల్లో వెంటనే ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Telukuntla Kishan, S/o. T.Lakshmi Narayana @ T.Laxminarayana, Aged about 61 years, Occ: Business, R/o. H.No. 3-9-614/1, Road No. 3, Padmavathi Nagar, Mansoorabad, Hyderabad - 500 068 (Aadhar No. 5037 9507 5368), was custody of the Original Documents in respect of Open Land bearing Plot No. 257, admeasuring 200 Sq.yards or 167.23 Sq.mtrs, in Sy.No. 53. situated at LASHKARGUDA Village, Hayathnagar Revenue Mandal (now Abdullapurmet Mandal), Ranga Reddy District, with the boundaries NORTH: Plot No. 258, SOUTH: Plot No. 256, EAST: Neighbour's Land, WEST: 30' feet wide Road (which stands on the name of my client) and on 14-12-2023 when he is going to get Xerox copies of the link documents, one of the Link Document i.e., Registered Sale Deed bearing document No. 3777/1998 Dated: 07-08- 1998 near to his house, my client had lost from the Plastic Cover Bag contains the above said original document and to that effect my client also taking steps to lodge complaint before police officials through mee-seva.
If any person or person(s) who came across the custody of the above said Original Link Registered Sale Deed bearing document No. 3777/1998 Dated: 07-08-1998 be pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- B.Bhaskara Chary,** Advocate
H.No.3-9-613, Plot No.77 EP Padmavathi Nagar Colony, Mansoorabad, Hyderabad-068
Ph.No.98660 24004

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client Sri.A.Vidyasagar Reddy, S/o. Sanjeeva Reddy, Aged about 55 years, Occ: Business, R/o. Plot No. 18-B, Padmavathi Nagar, Road No. 3, Mansoorabad, Hyderabad - 500 068 (Aadhar No. 4161 5848 4627), was custody of the Original Documents in respect of Open Land bearing Plot No. 81, admeasuring 200 Sq.yards or 167.23 Sq.mtrs, in Sy.No. 654, situated at PEDDA AMBERPET Village, Hayathnagar Revenue Mandal (now Abdullapurmet Mandal, Ranga Reddy District) with the boundaries NORTH: 25' wide Road, SOUTH: Plot No. 76, EAST: Plot No. 80, WEST: Plot No. 82 (which stands on the name of my client) and on 14-12-2023 when he is going to get Xerox copies of the link documents i.e., (1) Original Registered Sale Deed bearing document No. 3556/2002 Dated: 17-06-2002 and (2) Original Registered Sale Deed bearing document No. 2175/2004 Dated: 03-03-2004 near to his house, my client had lost from the Plastic Cover Bag contains the above said original documents and to that effect my client also taking steps to lodge complaint before police officials through mee-seva.
If any person or person(s) who came across the custody of the above said (1) Original Registered Sale Deed bearing document No. 3556/2002 Dated: 17-06- 2002 and (2) Original Registered Sale Deed bearing document No. 2175/2004 Dated 03-03-2004 be pleased to hand-over to the undersigned or to my client.

**Sd/- B.Bhaskara Chary,** Advocate
H.No.3-9-613, Plot No.77 EP Padmavathi Nagar Colony, Mansoorabad, Hyderabad-068
Ph. No.98660 24004